క్లుప్తంగా

ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి



ఏటూరునాగారం: ప్రతీ వాహనదారుడు ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని ఏఎస్సై సుబ్బారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. వాహనాదారులు సరైన పత్రాలు లేక పోతే సీజ్ చేస్తామన్నారు. ప్రతి ద్విచక్రవాహన దారుడు హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలన్నారు. ఈ కార్యక్రమం లో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అండగా ఉంటాం..

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు 12వ వార్డులో గల దివ్యాంగులైన సముద్రాల సీత, సముద్రాల స్రవంతి కుటుం బాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, ముక్కెర లాలయ్య ఆదివారం అన్నారు. క్రాస్‌రోడ్డులో నివాసం ఉంటున్నారని, వారిని కొంత మంది బెదిరిస్తున్నట్లు సోషల్‌మీడియాలో తెలుసు కొని వారి ఇబ్బందులు తెలుసుకున్నామ న్నారు. పక్కా ఇళ్లు, సరైన రక్షణ లేక అవస్థలు పడుతున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

స్టవ్ వెలిగిస్తుండగా చెలరేగిన మంటలు

- మహిళకు గాయాలు

వాజేడు: వంట చేయడం కోసం స్టవ్ వెలిగిస్తుం డగా మంటలు చెల రేగడంతో మహిళలు గాయాలైన సంఘటన మండల పరిధిలోని ప్రగళ్లపల్లి కాలనీలో ఆదివారం చోటు చేసుకుం ది. వివరాల ప్రకారం ప్రగళ్లపల్లి కాలనీకి చెం దిన లేగల పార్వతమ్మ వంట చేయడం కోసం స్టవ్‌ను వెలిగించింది. ఒక్క సారిగా మంటలు చెలరేగి చీరకు అంటు కోవడంతో ఇంట్లో వారు చూసి మంటలను ఆర్పారు. వెంటనే 108 అం బులెన్స్‌లో వెంకటాపురం(కె) వైద్యశాలకు తర లించారు. చికిత్స చేసిన వైద్యులు 30 శాతం మేర గాయాలైనట్లు వెల్లడించారు.

సింగరేణిని కనుమరుగు చేసేందుకు కుట్ర



కాటారం: ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణిని తెలంగాణ ప్రాంతంలో కనుమరుగు చేసేం దుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పోలం రాజేందర్ ఆరోపించారు. మండల కేం ద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ.. సింగ రేణి జోలికి వస్తే సహించేది లేదన్నారు. సింగరే ణిని కాపాడుకోవడం కోసం దశలవారిగా ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు బాధ్యతగా సింగరేణి పరిరక్షణ కోసం ముందునడవాలని కోరారు. మోదీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామ గుండంకు వచ్చినప్పుడు ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని దొంగ హామీలు ఇచ్చారని విమర్శించారు. సింగరేణి కార్మికులకు అండగా ఉంటామని నమ్మబలికి ఈ రోజు సింగరేణినే లేకుండే చేసే విషపు కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి బ్లాక్‌ల వేలం ప్రక్రి యను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వెంటనే వేనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, మండల కమిటి సభ్యులు మల్లేశ్వరీ, నాయకులు తిరుపతి, మానస, సరిత, తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లు ప్రారంభం



మొద్దులగూడెంలో నాటు వేస్తున్న కూలీలు



పొలాన్ని ట్రాక్టర్‌తో దమ్ము చేయిస్తున్న రైతు

బోరు, బావి నీళ్లపై నమ్మకంతోనే సాగు

గోవిందరావుపేట: మడలంలో వరినాట్లు ప్రారంభ మైనవి. వర్షాలు సకాలంలో పడకపోవడంతో రైతు ల్లో ఆందోళన మొదలైంది. బోరుబావుల కింద పోసి న నారు పెరగడంతో రైతులు నాట్లు వేస్తున్నారు. నా లుగు రోజుల నుంచి రాత్రి వేళ రోజుకో గంట సేపు కురిసే వర్షంకి బోరు, బావులనీళ్ల సహాయంతో పం ట పొలాల్లో నీళ్లని నిల్వ చేసి వరి నాట్లు వేస్తున్నారు. మండలంలోని పస్రా, మొద్దులగూడెం, గోవింద రావుపేట, బుస్సాపూర్, చల్వాయి గ్రామలలో రైతు లు వరి నాట్లు వేస్తున్నారు. చాలా మంది రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. అనుకున్న స్థాయిలో వర్షాలు పడితే పూర్తి స్థాయిలో వరి నాట్లు వేసేందుకు రైతులు సిద్ధం చేసుకుంటున్నారు.

మాసన్‌లొద్దిలో 'మాన్‌సూన్' సందడి



మాసన్‌లొద్దిలో స్నానాలు చేస్తున్న పర్యాటకులు



మాసన్‌లొద్ది వద్ద పర్యాటకుల సందడి

వాజేడు : మండల పరిధి లోని దూలాపురం సమీపంలో గల గుట్టపై నుంచి జాలువారుతున్న మాసన్‌లొద్దిని ఆదివారం వందల సంఖ్యలో పర్యాటకులు సందర్శించారు. జలపాతం నుంచి వచ్చే నీటి ధారలో స్నానాలు చేస్తూ సెల్ఫీలతో 'మాన్‌సూన్' సందడి చేశారు. అయితే పర్యాటకు లు ఇక్కడి వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉం టుంది. ఎలాంటి రోడ్డు సౌకర్యం లేక, వాహ నాలు వెళ్లలేక, కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. కాగా పర్యాటకులను అటవీ శాఖ ఇక్కడికి వెళ్లొ ద్దని గతంలోనే ఆదేశించింది. అడవిలో దూరంగా ఉండటం, రహదారి సౌకర్యం లేక పోవడం, నిర్మానుష్య ప్రదేశం కావడంతో పాటు ఎలాంటి ప్రమాదం జరిగినా సమాచారం తెలిసే అవకాశం లేదు. దీంతో మాసన్‌లొద్ది సందర్శనకు వెళ్లొద్దని ఆదేశాలను జారీ చేశారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



రిలే నిరాహార దీక్ష చేస్తున్న అంగన్‌వాడీలు

ములుగు రూరల్: అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం రెండో రోజు కొనసాగాయి. ఈ సంద ర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేం దర్ రెండోరోజు దీక్షలను ప్రారంభించి మాట్లా డారు. ప్రభుత్వం అంగన్‌వాడీల రిటైర్మెంట్ ప్రక్రి యను వెంటనే నిలిపి వేయాలన్నారు. కొంత మంది ఆయాలు, టీచర్లకు ఆధార్‌కార్డు ప్రకారం వయస్సు తక్కువ ఉంటే 65ఏళ్ల లోపల ఉన్నప్పటికీ మీరు రిటైరు అయ్యారు ఇక నుంచి సెంటర్‌కు రావద్దని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. వయస్సు నిర్ధా రణకు బోన్ పరీక్షలు చేపిస్తామని మాట్లాడడం సరికాదన్నారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క స్పందిం చి అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీలు ఆదిలక్ష్మీ, మానస, రాధిక, సన, లక్ష్మీ, రాజమ్మ, అనిత, కవిత, సరోజన, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

పొక్లెయిన్‌ను అడ్డుకున్న గ్రామస్తులు

వాజేడు: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పొక్లెయిన్‌ను (కొబెల్కో 220 పవర్)ను చక్రాలతో తీసుకు వెళ్తుండగా ఆదివారం మండలకేంద్ర వాసు లు అడ్డుకున్నారు. ఇనుప చక్రాల మూలంగా తారు రోడ్డు దెబ్బతింటుందని వాహనంపై తీసుకు వెళ్లా ల్సిన వాహనాన్ని రహదారిపై నుంచి ఎలా తీసుకు వెళ్తారని నిలదీశారు. సదరు వాహన డ్రైవర్ సంబం ధిత కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడం తో తెలియక తీసుకు వచ్చారని లారీపై ఎక్కించు కుని వెళతామని తెలుపడంతో పాటు వెంటనే లారీలో ఎక్కించి తీసుకువెళ్లారు. అడ్డుకున్న వారిలో జగన్నాథ రాజు, సంజీవ, రమేష్, నర్సింహులు, పగిడయ్య తదితరులు ఉన్నారు.



పొక్లెయిన్‌ను అడ్డుకున్న గ్రామస్తులు

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



పస్రాలో అభివాదం చేస్తున్న నాయకులు

గోవిందరావుపేట: మండల పరిదిలోని పస్రా గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీస్ ఆవిర్భావ వేడుక లు ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు తోకల రాం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మహాజన సోష లిస్టు పార్టీ జాతీయ నాయకులు ఇరుగు పైడి, జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు హాజరైయ్యారు. ముందుగా ఎమ్మార్పీస్ కార్యాలయంలో ఇరుగు పైడి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పైడి, శ్యాంబాబులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ అద్భుతమైన నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఎమ్మార్పీస్ ఉద్యమానికి, మాదిగ జాతికి మంద కృష్ణ మాదిగ రూపంలో సమర్ధవంతమైన నాయకత్వం లభించింది అని అన్నారు. ఈ కార్యక్ర మంలో పేరాల బలరాం, ఎనగందుల మొగిళి, పం గ శ్రీను, తిక్క దుర్గారావు, దీపాక నాగరాజు, వేల్పుల సాంబయ్య, సదయ్య, దీపాక కృష్ణ, పసుల సమ్మయ్య, యాకోబ్, భద్రయ్య, సురేష్, సంజీవ, రాము, తేజ తదితరులు పాల్గొన్నారు.

పక్క జిల్లాలకు తరలుతున్న నీరు

కన్నాయిగూడెం: తలాపునే గోదావరి ప్రవహిస్తున్న ఇక్కడ నివసిస్తున్న వారికి చుక్క నీరు అందడం లేదని పక్క జిల్లాలకు తరలిస్తున్నారని ప్రజా సం ఘాల జేఏసీ చైర్మన్ మంజుల భిక్షపతి అన్నారు. ఆదివారం ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మంజుల భిక్షపతి నాయకులతో కలిసి తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజీ, దేవాదుల ఎత్తిపోతలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. సమ్మక్క సాగర్ బ్యారేజీ దేవాదుల ఎత్తిపో తలతో చుట్టు పక్కల మండలాలకు గాని ఈ మండ లానికి గానీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఇక్కడి నుంచి జనగామ, హనుమ కొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాలతో ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నారని వాపోయారు.



సమ్మక్క సాగర్ బ్యారేజీని పరిశీలిస్తున్న భిక్షపతి

ఇక్కడి ప్రజలకు నీరు కావాలంటే రూ.లక్షలు వెక్షిం చి బోరులు వేసుకోని పంటలు, తాగు నీరు వాడు కోవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇక్కడి చెరువులను రిజర్వా యర్‌లుగా నిర్మించి గిరిజన ప్రజలకు నీరు అందిం చాలని కోరారు. ఓదేలు, సారయ్య ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ములుగు: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందుకున్న వారితో మంత్రి సీతక్క



గోవిందరావుపేట: తూము వద్ద కొబ్బరికాయ కొడుతున్న మంత్రి సీతక్క

ములుగు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లాకేంద్రంలోని ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభు త్వానికి ప్రజల అండదండలు ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15వ లోపు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయబోతున్నట్లు తెలిపారు. మంత్రి వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, వెంక టాపురం(ఎం) మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్య నారాయణ, బొక్క సత్తారెడ్డి, వంశీకృష్ణ, కంబాల రవి, మట్టెవాడ తిరుపతి ఉన్నారు.

లక్నవరం చెరువు తూమును పరిశీలన

గోవిందరావుపేట: మండలంలోని లక్నవరం చెరువు తూమును మంత్రి సీతక్క ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లా డుతూ.. తూము మత్తడి లీకేజీలు లేకుండా మరమ త్తులు చేపట్టడం జరిగిందని రైతులకు రెండు పం టలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శ

ములుగు రూరల్: మండల పరిదిలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన మండల సాధన సమితి అధ్య క్షుడు రాజు తండ్రి భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మం త్రి సీతక్క పరామర్శించి ఆర్థిక సాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను నియమించాలి

ఏటూరునాగారం: తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను వెంటనే నియమించాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడు స్తున్నా దళితులు ఇంకా సమానత్వం కోసం పోరాడుతూనే ఉన్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీనివాస్‌ను కులం పేరుతో వేధింపులకు గురిచేసి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన సీఐ, నలుగురు కానిస్టేబుళ్లను ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.5కోట్ల నష్టప రిహారం ఇవ్వడంతో పాటు ఎస్సై భార్యకు గ్రూప్2 ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ములుగు: జిల్లా కేంద్రంలో మహర్షి కళాశాలలో 2007–09(ఎంపీసీ) ఇంటర్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థును ఆదివారం కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. మిత్రులు కలుసు కొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మహ ర్షి కళాశాలల కరెస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి , అ. ధ్యాపకులు మాట్లాడుతూ.. తమ దగ్గర విద్యనభ్య సించిన విద్యార్థులు నేడు ఉన్నతస్థాయిలో ఉడటం సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి, కళాశాల ప్రి న్సిపాల్ సంజయ్ కుమార్, అధ్యాపకులు సుధాకర్, జాకోబ్, శాంత కుమార్, నసీరొద్దీన్, శంకర్‌లను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించారు.

జీసీసీ సేల్స్‌మెన్ మృతి

వాజేడు: మండల పరిధిలోని కొప్పుసూరు జీసీసీ సేల్స్ మెన్‌గా పని చేస్తున్న చెరు పుల సమ్మయ్య(58) ఆది వారం ఉదయం ఇంటి వద్ద మృతి చెందారు. ఏటూరు నాగారం మండల పరిధిలోని చిన్నబోయిన పల్లి సమ్మయ్య స్వగ్రామం కాగా గత ఎనిమిది నెలలుగా మండల పరిధిలోని కొప్పు సూరు జీసీసీలో సేల్స్ మెన్‌గా పని చేస్తున్నారు.



సమ్మయ్య(ఫైల్)

పోచమ్మతల్లికి బోనాలు



బోనాలతో తరలివెళ్తున్న భక్తులు

కన్నాయిగూడెం: మండల పరిధిలోని బుట్టాయిగూ డెంలో ఆదివారం పోచమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. శివసత్తుల పూనకాలతో సందడి నెలకొంది. పంటలు బాగా పండి పిల్లాపాప లతో సల్లంగా ఉండాలని పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు.

'పట్టా జారీలో అధికారుల ఆలస్యం'

ములుగు: పట్టాదారు నుంచి నిబంధ నల ప్రకారం కొనుగోలు చేసిన భూమికి పట్టా జారీ చేయడంలో రెవెన్యూ అధికారులు ఆలస్యం చేస్తు న్నారని రైతు బత్తోజు పద్మనరసింహ చారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తన భూమి వద్ద ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రామచంద్రపురం రెవెన్యూ పరిధి ఏసునగర్ సమీపంలోని సర్వే నంబర్ 220/4 లో(ప్రస్తుత సర్వే నెంబర్ 3863–3874) 19 ఎకరాల 10 గుం టల భూమిని 2004 లో ఎలగందుల సోమయ్య పెండెం హేమాద్రి, వెంకటే శ్వర్లు , వీర సోములు నుంచి కొనుగోలు చేశామ న్నారు. తదనంతరం బాలుగు శోభారాణి, బాలుగు లక్ష్మీనివాసంలు భూమి తమదే అంటూ కోర్టును ఆశ్రయించారని, వారి ఇరువురితో సయోధ్య కుద రక పోవడంతో తాను సైతం కోర్టును ఆశ్రయిం చానని అన్నారు. 2009లో బాలుగు శోభారాణి, బాలుగు లక్ష్మీ నివాసం, కనుకుంట్ల సాంబయ్య, కనుకుంట్ల శాంత లోక్ అదాలాత్‌లో సయోధ్య కుదు ర్చుకొని 220/4లోని భూమి బత్తోజు పద్మనరసి హాచారి భూమి అని తనకు రాసి ఇచ్చారని అన్నారు. ఇదంతా జరిగాక పట్టాదారు పాస్‌పుస్తకం రాకపోవడంతో హైకోర్టును ఆశ్రహించామని అన్నారు. స్పందించిన ధర్మా సనం 2009 లోక్ అదాలత్ ప్రకారం భూమిని పద్మపే రుపై మార్చాలని ఉత్తర్వులు ఇచ్చారని అన్నారు. దీంతో పాస్ బుక్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదిక్ష ణలు చేసినా లాభం లేకుండా పోయిందని అన్నారు. అధికారులసూచనలతో ధరణి పట్టాపాస్ బుక్‌కు అప్లై చేసినా న్యాయం జరగడం లేదని అన్నారు. ప్రస్తుతం ఈ అంశం ధరణి పెండింగ్‌లో ఉందని అన్నారు. తహసీల్దార్ ఫైల్‌ను ఆర్‌ఐకి ఫార్వర్డ్ చేశా రని అన్నారు. అడిగిన ప్రతిసారి ఏదో ఒక కారణం చెప్పుకుంటూ ఆర్‌ఐ ఇబ్బందులకు గురి చేస్తున్నా రని అన్నారు. కలెక్టర్, ఉన్నతాధికారులు ధరణి ఫైల్ ద్వారా పట్టాదారు పుస్తకం అందించి న్యాయం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న రైతు పద్మనరసింహాచారి

మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దు



ఏటూరునాగారం: ప్రజలతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న సీఐ బండారి కుమార్

ఏటూరునాగారం: మావోయిస్టులకు ఎలాంటి ఆశ్రయం కల్పించొద్దని సీఐ అనుముల శ్రీనివాస్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం మండ లంలోని రాయబంధం గొత్తికోయగూడెంలో ఇళ్లను సోదాలు నిర్వహించి అసాంఘిక శక్తులు ఆశ్రయం కల్పించరాదని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆదివాసీ ప్రజలు ఏజెన్సీ ప్రాంతాలలో దట్టమైన అడవుల్లో నివసిస్తున్నందున వారికి విద్య, వైద్యం, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు అందించాలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ, ఓఎస్‌డీ, ఏఎస్పీ దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. పిల్లలను చదివించే దిశగా వారిని ప్రోత్సహించాలని, ప్రస్తుత వర్షాకాలంలో విష జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. గర్భిణులు, వృద్ధుల వివ రాలను సేకరించారు. మంగపేట, కన్నాయిగూడెం, ఏటూరునాగారం ప్రాంతాల్లోని కన్నాయి గూడెం గొత్తికోయగూడేల వివరాలను సేకరించినట్లు తెలిపారు. మావోయిస్టుల ఆచూకీ తెలిపితే బహు మతి ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని సీఐ బండారి కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మల్లాపురం, కర్ర వానిగుంపు గ్రామాల్లో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. అనుమానిత వ్యక్తులు ఎవరైన గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచ రిస్తున్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. యువ తకు ఉపాధి, ఉద్యోగ రంగాల్లో కావాల్సిన సహాయ సహకారాలను పోలీసుశాఖ నుంచి ఎల్లప్పుడు అం దించేందకు సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్సై తిరుపతి రావు, సీఆర్‌పీఎఫ్ సిబ్బం ది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

పిచ్చి కుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బోదాపురం గ్రామంలో పిచ్చి కుక్క దాడి లో ముగ్గురికి గాయాలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం బోదాపురం గ్రామానికి చెం దిన చోడి పెంటయ్య, నాగమ్మ, వెంకటలక్ష్మి అనే ముగ్గురు గ్రామంలోని కిరాణా షాపు వద్ద నిత్యావ సర సరుకుల కోసం వచ్చారు. కాగా సరుకులు కోని ఇంటికి వెళ్తున్న సమ యంలో పిచ్చి కుక్క దాడి చేయటంతో ముగ్గురికి తీవ్ర గాయాలైయ్యాయి వెం టనే వారిని వెంకటాపురం వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహించారు.



గాయపడిన పెంటయ్య